తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT



తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు. ఇప్పటికే కేంద్రం దగ్గరకు ప్రతిపాదనలు పంపించగా.. కొత్త ఎయిర్‌పోర్టుల నిర్మాణం దిశగా అడుగులు పడుతున్నాయి.

సంపుటి 1 సంచిక :157 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ శుక్రవారం 10-01-2025 వెల: 5/రూ.

# ముగిసిన కెటిఆర్ ఏసీబీ విచారణ

- ఆరున్నర గంటలపాటు విచారించిన ఎసిబి కెటిఆర్‌తో
- పాటు న్యాయవాది రామచంద్రరావుకు అనుమతి
- దానకిషోర్, అర్వింద్‌కుమార్ స్టేట్‌మెంట్స్ ఆధారంగా
- విచారణ పలు కీలకాంశాలపై వివరణ కోరిన ఎసిబి

## రేసింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరయ్యారు

ఫార్ము లా ఈ కార్ రేసింగ్ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరయ్యారు. గురువారం ఉదయం నందినగర్‌లోని నివాసం నుంచి కెటిఆర్ ఎసిబి కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఎసిబి విచారణ ప్రారంభమైంది. కెటిఆర్‌తో పాటు న్యాయవాది రామచంద్రరావు ఎసిబి కార్యాలయంలోనికి అనుమతించారు. హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ గదిలో కెటిఆర్‌ను, న్యాయవాదిని లైబ్రరీలో కూర్చోబెట్టేందుకు ఎసిబి ఏర్పాట్లు చేసింది. దాదాపు ఆరున్నర గంటల పాటు ఎసిబి అధికారులు కెటిఆర్‌ను ప్రశ్నించారు. సాయంత్రం 5.15 గంటల సమయంలో కెటిఆర్ ఎ సిబి కార్యాలయం నుంచి బయటకు వ చ్చారు. ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని ఎసిబి అధికారులు కెటిఆర్‌కు సూచించారు.కేసు దర్యాప్తు అధికారి డిఎస్‌పి మజీద్ ఖాన్ కెటిఆర్ ను విచారించగా, ఎసిబి జాయింట్ డై రెక్టర్ రితిరాజ్ విచారణను పర్యవేక్షించారు. ఈ విచారణను వేరే గదిలో నుం చి కెటిఆర్ న్యాయవాది రామచంద్రరా వు చూసేలా ఏర్పాట్లు చేశారు. ఫార్ము లా ఈ రేసు కేసులో కెటిఆర్‌పై అనేక ఆరోపణలు రాగా, అవి నిరూపించడానికి ఎసిబి అధికారులు విచారణ చేపట్టారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ ప్రా జెక్టులో నియమాలను ఉల్లంఘించి రూ.55 కోట్లు ఎఫ్ఇఒకు బదిలీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి.గత కొన్ని రోజులుగా ఈ కేసు చుట్టూ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. విచారణ సందర్భంగా మధ్యాహ్నం 1. 30 గంటలకు ఎసిబి అధికారులు లం చ్ బ్రేక్ ఇచ్చారు. లంచ్ తర్వాత తిరిగి విచారణ ప్రారంభమైంది. లంచ్ బ్రేక్ వరకు మూడు గంటల పాటు కెటిఆర్ ఎసిబి అధికారులు విచారించారు. ఫార్ములా ఈ- కార్ రేస్లో జరిగిన నగదు చెల్లింపులపై కెటిఆర్ మధ్యాహ్నం వరకు ఎసిబి 15 ప్రశ్నలు అడిగినట్లు సమాచారం.



